www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 1 డిసెంబర్ 2025
5
తిరుపతి

పిజిఆర్ఎస్ రద్దు : కమిషనర్ మౌర్య

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: దిత్వా తుపాను కారణంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక, డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాలు రద్దు చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, సిబ్బంది ప్రజలు తుఫాను సహాయక చర్యల్లో ఉంటారని తెలిపారు. ప్రజలు హెల్ప్ లైన్ నెంబర్ 0877-2256766, 9000822909ను సంప్రదించాలని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.

ప్రజా విజ్ఞప్తుల దినోత్సవం రద్దు : తహశీల్దార్ సయ్యద్ ఇక్బాల్

ప్రజాశక్తి - వాకాడు: తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు సోమవారం మండలంలో ప్రజా విజ్ఞప్తుల దినోత్సవాన్ని రద్దు చేసినట్లు వాకాడు మండల తహశీల్దార్ సయ్యద్ ఇక్బాల్ తెలిపారు. తుఫాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాకాడు రెవెన్యూ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు.

పెంచలయ్య హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి

సిపిఎం, ఐద్వా, సిఐటియు నేతలు డిమాండ్

ప్రజాశక్తి - రేణిగుంట: నెల్లూరు జిల్లా, వేదాయపాలెం, డి.ఆర్.డి.టి. కాలనీకి చెందిన ప్రజానాట్యమండలి యువ నాయకుడు ప్రజల్లో మాదకద్రవ్యాల ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ నిరంతరం పోరాడిన కామ్రేడ్ పెంచలయ్యను శుక్రవారం, గంజాయి ముఠా కాపుగాసి చాలా దారుణంగా కత్తులతో వెంటాడి దారుణంగా హత్య చేసిన ఘటనను రేణిగుంట సిపిఎం, ఐద్వా మహిళా సంఘం, సిఐటియు సంఘాల నేతలు తీవ్రంగా ఖండిస్తూ ఆదివారం రేణిగుంట అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కొండ్రెడ్డి హరినాథ్, జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు ఓ.వెంకటరమణ, సిఐటియు మండల కన్వీనర్ కాంజేరి సెల్వరాజ్, ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు కొండ్రెడ్డి ఈశ్వరమ్మలు మాట్లాడుతూ.. గంజాయి, మాదకద్రవ్యాలతో అన్ని వర్గాల ప్రజలకు, ముఖ్యంగా యువత భవిష్యత్తు జరిగే నష్టాన్ని స్కూల్స్, కళాశాలల్లో, బస్టాండ్‌లో వీధుల్లో ఈ పాటల ద్వారా ప్రజలను మేల్కొల్పిన ప్రజానాట్యమండలి కళాకారుడు కామ్రేడ్ పెంచలయ్యను గంజాయి ముఠా దారుణంగా హత్య చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఇది కూటమి ప్రభుత్వం వైఫల్యమేనని ఆరోపించారు. గంజాయి రహిత రాష్ట్రంగా చేస్తామన్న హామీ మాటలకే పరిమితమయిందని, ఆచరణలో లేకపోవడంతో గంజాయి ముఠాలు, మాదకద్రవ్య గ్యాంగులు బలపడ్డాయని తెలిపారు. అవగాహన కల్పించే సామాజిక కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని, ఈ హత్యకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించి దోషులను వెంటనే పట్టుకొని.. కఠినంగా శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రేణిగుంటలో కూడా గంజాయి ముఠా, మాదక ద్రవ్యాల గ్యాంగులపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి.. ప్రజలకు, మహిళలకు, యువతకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు భారతి, అమ్ములు, మహేశ్వరమ్మ, గిరిజన సంఘం మండల నాయకులు సులోచన, ఆటో యూనియన్ మండల నాయకులు దీప, బిల్డింగ్ రంగం యూనియన్ మండల కార్యదర్శి రాజశేఖర్, సిఐటియు మండల కన్వీనర్ సెల్వరాజ్, ఆవాజ్ సంఘం మండల నాయకులు దిలీప్ భాషా, జన విజ్ఞాన వేదిక నాయకులు వెంకటరమణ, సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ కన్వీనర్ హరినాథ్ పాల్గొన్నారు.

రేణిగుంటలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న సిపిఎం, ఐద్వా, సిఐటియు నాయకులు

అతి కిరాతకంగా హతమార్చారు

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: గంజాయికి వ్యతిరేకంగా పోరాటం చేశాడన్న అక్కసుతో నెల్లూరు రూరల్ ప్రజానాట్యమండలి కళాకారుడు పెంచలయ్యను అతి కిరాతకంగా హతమార్చిన హంతకులను కఠినంగా శిక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య డిమాండ్ చేశారు. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ఆదివారం స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద సిపిఎం నాయకులు నిరసన తెలిపారు. పెంచలయ్య హత్యను ప్రభుత్వం సీరియస్ గా తీసుకొని హంతకులను పట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలని కోరారు. పెంచలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని సూచించారు. సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య, గెడి వేణు, వెంకటేష్, గురునాథం, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

గంజాయి వ్యాపారంకోసమే హత్య

: సిపిఎం నాయకులు దాసరి జనార్దన్

ప్రజాశక్తి - కేవిబి పురం: నెల్లూరు రూరల్ మండలం నివాసి, సిపిఎం ప్రజానాట్యమండలి కార్యకర్త పెంచలయ్యను గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయాలకు వ్యతిరేకంగా చేసిన పోరాటాల వల్ల తమ వ్యాపారాలు నష్టపోతామని గ్రహించిన గంజాయి బ్యాచ్ ముఠా నాయకురాలు, తొమ్మిది మంది అతి కిరాతకంగా హత్య చేయించడం దారుణమని సిపిఎం పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్దన్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వారిని కఠినంగా శిక్షించాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, హోం మంత్రి, ఉపముఖ్యమంత్రి పత్రికా ప్రకటనకే పరిమితం కాకుండా చేతల్లో చూపించి హంతకుల వెనక ఎంత పెద్ద నాయకులు ఉన్నా అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని జనార్దన్ డిమాండ్ చేశారు. పెంచలయ్య కుటుంబానికి తమ సంతాపాన్ని తెలిపారు. సిపిఎం కార్యకర్త పెంచలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

రైల్వే డివిజన్ కోసం పార్లమెంట్ సమావేశాల్లో మాట్లాడండి

- రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి వినతి

రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి బాలాజీ జిల్లా రైల్వే డివిజన్ సాధన సమితి సభ్యుల వినతి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని, రానున్న పార్లమెంట్ సమావేశాల్లో ప్రస్తావించాలని కమిటీ నేతలు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బాలాజీ జిల్లా రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ మాట్లాడుతూ రాయలసీమలో వెనకబడిన ప్రాంతమైన ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటుకు కేంద్ర మంత్రులతో మాట్లాడి డివిజన్ ఏర్పాటు కోసం పార్లమెంట్‌లో తీర్మానం చేయాలని సూచించారు. రైల్వే డివిజన్ ఏర్పాటు అయితే ఉమ్మడి చిత్తూరు జిల్లాతో పాటు కడప అనంతపురం నెల్లూరు జిల్లాలో ఉండే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. రైల్వే బడ్జెట్ లో కొత్త ప్రాజెక్టులు కూడా మంజూరు అవుతాయని బాలాజీ రైల్వే డివిజన్ తోనే నిజమైన అభివృద్ధి జరుగుతుందన్నారు. తర్వాత సౌత్ సెంట్రల్ రైల్వే అడ్వైజరీ కమిటీ కన్వీనర్ పిసి రాయలను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలాజీ రైల్వే డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల పరిశీలన

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: దిత్వా తుపాను నేపథ్యంలో అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్, కమిషనర్ మౌర్య అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. తుపాను నేపథ్యంలో ఆదివారం నగరంలోని లక్ష్మీపురం కూడలి, డి.ఆర్.మహల్ రోడ్డు, లెప్రసీ కాలనీతో పాటు పలు ప్రాంతాల్లో అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. కాలువల్లో చెత్త వేయడం వలన ఎక్కడిక్కడ పేరుకు పోయి వర్షపు నీరు రోడ్లపైకి వచ్చి ప్రజలకు ఇబ్బంది కలుగుతోందన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్, కూరగాయల వ్యర్థాలు, థర్మాకోల్ షీట్లు వంటివి వేయడం వలన నీరు ఆగిపోతున్నాయని తెలిపారు. వ్యర్థాలను మీ వద్దకు వచ్చే మున్సిపాలిటీ సిబ్బందికి ఇవ్వాలని సూచించారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్త, వర్షపునీరు బయటికి పంపేందుకు మ్యాన్ హెూల్స్ ఉంటాయని అటువంటి ప్రాంతాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రజలు అవసరం అయితే తప్ప బయటకు రావొద్దని తెలిపారు. పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. పురాతన భవనాలు, చెట్ల కింద నివాసం ఉండొద్దని ప్రజలను కోరారు. అండర్ బ్రిడ్జిలు, నీరు ఎక్కువగా చేరే ప్రాంతాల వద్దకు వెళ్లొద్దని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుని ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. అత్యవసర సమయాల్లో కంట్రోల్ రూమ్ 0877-2256766, 9000822909 సంప్రదించాలని సూచించారు. కమిషనర్ వెంట మున్సిపల్ ఇంజినీర్ లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ లు వెంకట ప్రసాద్, రాజు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు.

మ్యాన్‌హోల్స్‌లో చెత్త తొలగింపును పర్యవేక్షిస్తున్న కమిషనర్ మౌర్య

కోల్డ్ షాక్‌తో కోళ్లు మృతి

- ప్రజాశక్తి వార్తకు స్పందన
- గ్రామాల్లో పశు వైద్య బృందం పర్యటన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : కోల్డ్ షాక్‌తో నాటు కోళ్లు మృతి చెందుతున్నట్లు పశు సంవర్ధక శాఖాధికారులు అభిప్రాయపడ్డారు. ఆదివారం 'కోళ్లకు కోలుకోలేని దెబ్బ' అన్న శీర్షికన ప్రజాశక్తిలో కథనం వెలువడింది. తక్షణమే స్పందించిన పశు సంవర్ధక శాఖ అధికారులు కోళ్ల మృతి అధికంగా ఉన్న తొట్టంబేడు మండలం బోనుపల్లిలో పర్యటించారు. కోళ్లు ఎలా చనిపోతున్నాయో పెంపకందారులను అడిగి తెలుసుకున్నారు. చనిపోయిన కోళ్లకు పోస్టుమార్టం నిర్వహించి వ్యాధి నిర్ధారణ చేసే ప్రయత్నం చేశారు. అయితే ఎలాంటి వ్యాధి లక్షణాలు కనబడకపోవడంతో కోల్డ్ షాక్ తో కోళ్లు మృతి చెందుతుంటాయనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. నమూనాలను ల్యాబ్‌కు పంపుతున్నట్లు చెప్పారు. కోళ్ల మరణాలు తగ్గుముఖం పట్టాక వ్యాక్సినేషన్ చేయిస్తామని తెలిపారు. అన్ని గ్రామాల్లో ఇదే తరహా నివారణా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. అనంతరం కోళ్ల పెంపకందారులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. శ్రీకాళహస్తి, సత్యవేడు పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు గోవిందరాజు భాస్కర్, మునిరాజా, తొట్టంబేడు పశువైద్యాధికారి శరత్ చంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృత్యు వాత పడిన కోడికి పోస్టుమార్టం నిర్వహిస్తున్న పశు వైద్యాధికారులు

నేడు విద్యా సంస్థలకు సెలవు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: ద్విత్వా తుపాను ప్రభావంతో తిరుపతి జిల్లాలో పలు మండలాల్లో ముసురు వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ తిరుపతి నగర పరిధిలోని విద్యా సంస్థలకు సోమవారం సెలవు ప్రకటించారు. నగర ప్రజలకు తుపాను నేపథ్యంలో తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని సూచించారు. అత్యవసర సమయాల్లో కంట్రోల్ రూమ్ నంబర్లుకు ఫోన్ చేసి సహాయం పొందాలని సూచించారు. అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

ప్రజాశక్తి - తిరుమల: తిరుమల శ్రీవారిని తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్ రవి దర్శించుకున్నారు. ఆదివారం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీటీడీ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో ఆర్.ఎన్ రవికి పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అలాగే ఆదివారం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో పలువురు ప్రముఖులు శ్రీవారిని దర్శించుకున్నారు. వైసీపీ ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, వైసీపీ ఎంపీ మద్దిల గురుమూర్తి, ప్రముఖ నిర్మాత అంబికా కృష్ణ, హాస్యనటుడు రోలర్ రఘు తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.

టీటీడీకి రూ.50 లక్షలు విరాళం

ప్రజాశక్తి - తిరుమల: ముంబైకు చెందిన జీన్ అండ్ బొమ్మాన్జీ దుబాష్ ఛారిటీ ట్రస్టు టీటీడీ శ్రీ బాలాజీ ఆరోగ్య వర ప్రసాదిని పథకానికి ఆదివారం రూ.50 లక్షలు విరాళం అందించింది. ఈ మేరకు ఆ ట్రస్టు సీఎఫ్ఓ చంద్రశేఖర్ కృష్ణమూర్తి శ్రీవారి ఆలయంలోని రంగ నాయక మండపంలో ఆలయ అధికారులకు విరాళం డీడీని అందజేశారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని ధిక్కరిస్తారా?

- సబ్ రిజిస్ట్రార్ ఆనంద్ రెడ్డికి ఎందుకు పోస్టింగ్ ఇచ్చారు?
- రెవెన్యూ మంత్రిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం
- రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ పోస్టుకు పలువురు ప్రయత్నాలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: ప్రభుత్వ నిర్ణయాలను ధిక్కరించే సాహసం చేస్తారా? రెవిన్యూ మంత్రి, సబ్ రిజిస్టర్ విభాగంలో ఉండే డిఐజి డిప్యూటేషన్ ఉత్తర్వులు ఆనంద్ రెడ్డికి ఎలా ఇచ్చారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తో పాటు చిత్తూరు ఇంచార్జ్ డిఐజి పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. సబ్ రిజిస్టర్ ఆనంద్ రెడ్డి సబ్ రిజిస్టర్‌గా ఎక్కడ పూర్తిస్థాయిలో పనిచేయలేదని ఇప్పుడు ఎక్కడ పనిచేసిన వివాదాలు, అవినీతి, సస్పెండ్‌లకు ఎక్కువ కాలం గుర్తైనారు. అటువంటి వ్యక్తికి రేణిగుంట సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్‌గా డిప్యూటేషన్ ఇవ్వడం ప్రభుత్వానికి తప్పుడు సంకేతాలు పోతున్నాయని ఆయన డిప్యూటేషన్ రద్దు చేయాలని సీఎం కార్యాలయం నుంచి రెవిన్యూ మంత్రికి ఆదేశాలు రావడంతో ఆనంద్ రెడ్డి డిప్యూటేషన్ రద్దు చేశారు. రేణిగుంట మండలంలో సబ్ రిజిస్టర్‌గా ఉన్న సమయంలో ఆనంద్ రెడ్డి వివాదాస్పదమైన భూములు, ప్రభుత్వ భూములు అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసి దళారులకు సహకరించి ప్రభుత్వానికి భారీ ఎత్తున అవినీతి పాల్పడ్డమే కాకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడంతో సబ్ రిజిస్ట్రాన్ రెడ్డిపై అనేక ఫిర్యాదులు వెళ్లడం జరిగింది. ఒక దశలో సీఎం కార్యాలయం వరకు ఆనంద్ రెడ్డి వ్యవహారం వెళ్లడంతో సీఎం చంద్రబాబు నాయుడు రంగంలో ఆనంద్ రెడ్డి డిప్యుటేషన్ రద్దు చేయడం జరిగింది. గత వైసిపి ప్రభుత్వం ఆనంద్ రెడ్డి రేణిగుంట సబ్ రిజిస్టర్‌గా దాదాపు రెండున్నర సంవత్సరం పనిచేశారు. ప్రభుత్వ భూములతో పాటు, నిషేధిత జాబితాలో ఉన్న భూములు, చెరువులు, వంకలు, కాలువలు, ఇనాం భూములు, అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసి భారీ ఎత్తున అవినీతికి పాల్పడ్డారు. అప్పట్లోనే ఆయనపై అనేక ఫిర్యాదులు వచ్చిన వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆయనను ఎవరూ కదిలించలేకపోయారు. 2024 లో ఆనంద రెడ్డిని సస్పెండ్ చేయడం జరిగింది. ప్రభుత్వానికి రావాల్సిన నిధులు రానీయకుండా గండి కొట్టడమే కాకుండా అక్రమ రిజిస్ట్రేషన్లు చేశారని అప్పట్లో చర్యలు తీసుకోవడం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత మళ్లీ ఆనంద్ రెడ్డి అమరావతిలో పైరవీలు చేసి మళ్లీ రేణుగుంట సబ్ రిజిస్టర్ గా రావడం జరిగింది. అయితే ఆయన తీరు మాత్రం ఏ మాత్రం మారలేదు. రేణుక సబ్ రిజిస్టర్ వచ్చిన తర్వాత కూడా ఆయన ఆగడాలు అంతులేకుండా పోయాయి. పలుమార్లు ఏసీబీ దాడుల్లో అక్రమ రిజిస్ట్రేషన్లు బయటపడడంతో ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. ఆయనపై చర్యలు తీసుకోవడానికి స్థానిక ఎమ్మెల్యే తో పాటు, రెవెన్యూ మంత్రి కూడా సహసం చేయలేకపోయారు. ఈయనపై వచ్చిన ఆరోపణలు ముఖ్యమంత్రి స్థాయిలో తీసుకెళ్లడం జరిగింది. అయితే నెల రోజులు క్రితం సబ్ రిజిస్టర్ ఆనంద్ రెడ్డిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. మళ్లీ ఆనంద్ రెడ్డి రెవెన్యూ మంత్రితో పాటు స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు సంప్రదింపులు చేసుకొని పెద్ద ఎత్తున పైరవీరులు చేసుకుని డిప్యూటేషన్ పద్ధతిలో రేణిగుంట సబ్ రిజిస్టర్ గత శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ వ్యవహారం నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి పోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆయన డిప్యూటేషన్ రద్దు చేయాలని ఆయన పై చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. దీంతో సబ్ రిజిస్టర్ ఆనంద్రెడ్డి మరోసారి పై చర్యలకు ఉపక్రమించారు.

రేణిగుంట సబ్ రిజిస్టర్‌గా పలువురు ప్రయత్నాలు..

రేణిగుంట సబ్ రిజిస్టర్ పోస్ట్ కోసం పలువురు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే శోభారాణి సబ్ రిజిస్టర్‌గా రావడానికి ప్రయత్నాలు చేస్తుండగా, కడప జిల్లా నుంచి ఇద్దరు ఓ మంత్రి ద్వారా పైరవీలు చేస్తున్నట్టు సమాచారం. రేణిగుంట మండలం విమానాశ్రయంతో పాటు జాతీయ రహదారులు, రాష్ట్ర రహదాలతో పాటు అనేక కొత్త పరిశ్రమలు వస్తూ ఉండడంతో ఇక్కడ భూముల ఎక్కువ డిమాండ్ ఉంది. దాంతోపాటు తిరుపతి రేణిగుంట పారిశ్రామికవాడలో ఇక్కడే ఉన్నాయి. రేణిగుంట సిఆర్ఎస్ ఉండడంతో ఉపాధి కోసం వివిధ రాష్ట్రాల నుంచి ఇక్కడ వచ్చి చాలామంది స్థిరపడ్డారు. దీనికి తోడు ఐటి పరిశ్రమలు కూడా రేణిగుంటకు వస్తూ ఉండడంతో భూముల విలువ బాగానే పెరిగింది. ఇక్కడ సబ్ రిజిస్టర్ గా పనిచేసేవారు చాలామంది తమకు లాభం ఉంటుందని ఉద్దేశంతోనే రాజకీయ నేతలు ద్వారా సిఫారసుతో రావడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

విహంగాల సందడి మొదలు

ప్రజాశక్తి -దొరవారిసత్రం: నేలపట్టు పక్షుల కేంద్రంలో విదేశి విహంగాల సందడి మొదలైంది. నేలపట్టు పక్షుల కేంద్రం ఆసియా ఖండంలోనే పేరుగాయించింది. ఈ కేంద్రం 458.92 హెక్టార్ల విస్తీర్ణంలో ఉంది. 1970లో పక్షి శాస్రవేత్త డాక్టర్ సలీమ్ అలీ ఈ కేంద్రాన్ని గుర్తించి, పరిశోదించాడు. 1976లో పక్షుల రక్షిత కేంద్రంగా గుర్తించారు. నైజిరియా, బర్మా, బాంగ్లాదేశ్, శ్రీలంక, కజకిస్థాన్, ఆఫ్ఘానిస్తాన్, ఆస్ట్రేలియా తదితర దేశాలనుండి పక్షులు నేలపట్టు కేంద్రానికి చేరుకొంటాయి. ఇక్కడి చెరువులోని కడప చెట్లుపై గుడులు కట్టుకొని గుడ్లుపెట్టి పొందిగి విడిది చేస్తూ, పులికాట్ సర్సులో చేపలను వేటాడి జీవనం సాగిస్తాయి. పక్షుల కేంద్రంలో నత్తాగుల్ల కొంగలు, గుడ బాతులు, తెల్ల కాంకణాయాలు, స్వాతి కొంగలు, నీటికాకులు వేల సంఖ్యలో అతిథులుగా విచ్చేశాయి. ఈ పక్షులను చూసేందుకు పర్యాటుకుల సందడి మొదలైనది. ఇప్పటకే కేంద్రంలో గుడ బాతులు (1316), నత్తాగుల్ల కొంగలు (2912), చిన్న నీటికొంగలు (1436), తెల్ల కంకణాయలు (1598), తెడ్డు ముక్కు కొంగలు (154) ఉన్నాయి. వీటిని చూడడానికి వివిధ పాఠశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో వస్తున్నారు. ఇక్కడకి వచ్చే పర్యటకులకు అవసరమైన వసతులను అధికారులు ఏర్పాటు చేస్తున్నారు.

పచ్చదనం పెంపుకు ప్రత్యేక ప్రణాళికలు

- తిరుమల కాలినడక భక్తులకు రక్షణ చర్యలు
- ఏనుగులను రెచ్చగొట్టే ప్రయత్నాలను చెయ్యొద్దు
- ప్రజాశక్తి ముఖాముఖిలో డీఎఫ్ఓ సాయిబాబా

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం): శేషాచలం అటవీ పరిధి తిరుపతి జిల్లా అటవీ భూభాగంలో పచ్చదనం పెంపు కోసం ప్రత్యేక ప్రణాళికతో కార్యచరణ అమలు చేయబోతున్నామని, దీంతోపాటుగా ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమలకు కాలినడకన వెళ్లే భక్తులకు ప్రత్యేక రక్షణ చర్యలు తీసుకున్నట్లు తిరుపతి జిల్లా అటవీ శాఖ అధికారి సాయిబాబా వివరించారు. ఇటీవల జిల్లా అటవీ శాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన సాయిబాబా తిరుపతి జిల్లా అటవీ శాఖలో తీసుకు వస్తున్న సంస్కరణలు, ప్రభుత్వ ఆదేశానుసారం చేసే కార్యక్రమాల వివరాలను ప్రజాశక్తి నిర్వహించిన ముఖాముఖిలో తెలిపారు.

ప్రజాశక్తి: శేషాచలం అటవీ పరిధిలో గడిచిన దశాబ్దాల కాలంగా ఎర్రచందనం అక్రమ రవాణా అడ్డుకట్టకు తీసుకున్న చర్యలను తెలపండి?

డీఎఫ్ఓ: శేషాచలం అడవుల నుండి దశాబ్దాల కాలంగా ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతుంది. అటవీ శాఖ నుండి ప్రారంభం నుండి స్మగ్లర్ల కదలికలు, ఎర్రచందనం దుంగల అక్రమ రవాణాపై అటవీ శాఖకు సంబంధించిన సిబ్బంది ఎప్పటికప్పుడు అడ్డుకట్ట వేస్తూ శేషాచలం ప్రాంతం నుండి అక్రమ రవాణా జరగకుండా పర్యవేక్షణ చేస్తున్నారు. గడిచిన 10 రోజుల కాలంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా ఉంచి మూడు కేసులను నమోదు చేసి ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకు న్నాము. అక్రమ రవాణా అడ్డుకట్టకు మరింత పటిష్ట ప్రణాళికను రచిస్తున్నాం.

ప్రజాశక్తి: పచ్చదనం పెంపు కోసం జిల్లా అటవీ శాఖ పరిధిలో తీసుకున్న నిర్ణయాలను వివరించండి?

డిఎఫ్ఓ: ప్రస్తుతం తిరుపతి జిల్లా పరిధిలో పచ్చదనం పెంపు కోసం ప్రభుత్వ నిర్ణయాల మేరకు కార్యచరణ అమలు చేస్తున్నాం. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేకంగా చొరవ చూపిన " గ్రేట్ గ్రీన్ వాల్ " కార్యక్రమంలో భాగంగా తీర ప్రాంతంలో 130 హెక్టార్లలో తాటి, సౌక మొక్కలను పెంచి గ్రీన్ కారిడార్‌గా అభివృద్ధి చేయాలన్నది సీఎం లక్ష్యమని, ఆ దిశగా ఇప్పటికే పనులు ప్రారంభిస్తున్నామన్నారు. సముద్ర తీర ప్రాంతంలో ఉన్న వాతావరణ స్థితులకు సంబంధించి ఈ మొక్కలు పెరగగలవని నిర్ణయించి వీటిని గుర్తించడం జరిగింది. దీని ద్వారా సముద్రతీరా ప్రాంతంలో ఎంత ఉపయుక్తంగా ఉంటుంది. దీంతోపాటుగా తిరుపతి జిల్లా పరిధిలోని మూడు నగరవనాలను ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి చేస్తున్నాం. ప్రజలకు ఎంతో ఉపయోగకంగా ఉండేవిధంగా ఈ నగర వనాలు సేవలు అందించబోతున్నాయి.

ప్రజాశక్తి: తిరుమలకు కాలినడకన వెళ్లే భక్తులకు ఎలాంటి రక్షణ చర్యలను తీసుకుంటున్నారు?

డీఎఫ్ఓ: తిరుమలకు వెళ్లే కాలినడక మార్గంలో చిరుత దాడులు జరిగిన నేపథ్యంలో గతంలో చిరుతల సంచారంపై ప్రత్యేక మానిటరింగ్ చేస్తూనే భక్తులను గుంపులు గుంపులుగా కొండపైకి వెళ్లే విధంగా అటవీ శాఖ సిబ్బంది, టిటిడి విజిలెన్స్ సిబ్బంది సంయుక్తంగా బృంద కార్యచరణ నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం దీనిని ఇలానే కొనసాగిస్తూ వైల్డ్ లైఫ్ అథారిటీ ఆఫ్ ఇండియా వారు తిరుపతికి వచ్చిన సందర్భంలో కొన్ని ప్రతిపాదనలు చేయాలని, బయో ఫెన్సింగ్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నాం. ఈ బయో ఫెన్సింగ్ కాలినడక మార్గానికి 10 నుండి 15 అడుగుల దూరంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేయబడుతుంది. ఇవే కాకుండా కాలినడక మార్గంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సీసీ కెమెరాలు ద్వారా వన్యప్రాణుల కదలికలను గుర్తించి భక్తులను అప్రమత్తం చేసే వ్యవస్థను ఇప్పటికే అమలులోకి తీసుకువచ్చాం.

ప్రజాశక్తి: తిరుపతి జిల్లా పరిధిలో పెరుగుతున్న ఏనుగుల దాడులకు, పంట నష్టాలకు ఎటువంటి నివారణ చర్యలను చేపట్టనున్నారు?

డీఎఫ్ఓ: తిరుపతి జిల్లా పరిధిలో ఏనుగులు తక్కువ శాతంలో ఉన్నా కానీ ఆహార అన్వేషణలో భాగంగా అటవీ సమీప ప్రాంతాల్లోని పంట పొలాలకు వచ్చి రైతులకు నష్టం కలిగిస్తున్నాయి. అటవీ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం ఇప్పటికే ఎలిఫెంట్ టాస్క్ ఫోర్స్ విధుల్లో నిమగ్నమై ఉంది. ఎలిఫెంట్ టాస్క్ ఫోర్స్ ద్వారా ఏనుగుల కదలికలను ఎప్పటికప్పుడు సమీప గ్రామాల ప్రజలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాట్సాప్ గ్రూపుల ద్వారా సమాచారాన్ని చేరవేస్తున్నాం. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల ప్రజలు ఏనుగుల కదలికలను గమనించి సమయమనం పాటించాలని, ఇలా కాకుండా వచ్చిన ఏనుగుల గుంపులను భయాందోళనకు గురి చేస్తూ పెద్ద శబ్దాలు, టపాకాయలు కాల్చి బెదిరింపు చేయడం వలన భయంతో ఏనుగులు మానవాళిపై దాడులకు తెగబడే ప్రమాదం ఉంది. అటవీ శాఖ సూచించిన విధంగా వాట్సాప్ గ్రూపు ద్వారా వచ్చిన సందేశాన్ని పాటిస్తూ ఏనుగుల గుంపును ఆ ప్రాంతం నుండి వెళ్లే వరకు ఎటువంటి రెచ్చగొట్టే పనులు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. ఏనుగులక కదలికలను గుర్తిస్తూ... వాటిని అడవిలోకి పంపే క్రమంలో టెక్నాలజీ ద్వారా పెద్ద శబ్దాలు చేసే విధానాన్ని ఇప్పటికే చిత్తూరు జిల్లా పులిచెర్లలో అమలులో ఉంది. దీనిని తిరుపతి జిల్లాల్లో కూడా అమలు చేయడానికి కృషి చేస్తున్నాం.

రైతు సంఘం అధ్యక్షులుగా మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి

ప్రజాశక్తి - కోట : కోట మండలం చౌడువు కట్ట(విద్యా నగర్)గ్రామానికి చెందిన మారంరెడ్డి శ్రీధర్ రెడ్డిని కోట మండలం రైతు సంఘం అధ్యక్షులుగా ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం గూడూరు టిడిపి పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌ను సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. కోట మండల రైతు సంఘం అధ్యక్షులుగా శ్రీధర్ రెడ్డిని ఎంపిక చేయడంతో గూడూరు నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శ్రీధర్ రెడ్డికి అభినందనలు తెలిపారు. మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తన మీద నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

నేడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

ప్రజాశక్తి - చంద్రగిరి: చంద్రగిరి మండలం, బుచ్చినాయుడు పల్లి గ్రామ పంచాయతీలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొంటారని మండల టీడీపీ నాయకులు గౌస్ భాష, బాలకృష్ణ మూర్తి, కొండారు ప్రవీణ్, నక్కారు ధనంజయ రెడ్డి తదితరులు తెలిపారు. కావున చంద్రగిరి మండలం ఉమ్మడి కూటమి పార్టీ కుటుంబ సభ్యులు, అధికారులు తప్పనిసరిగా హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

వాసుదేవ నాయుడు మృతికి తుడా చైర్మన్ నివాళి

ప్రజాశక్తి - చంద్రగిరి: చంద్రగిరి మండలం, నాగయ్యగారిపల్లెకు చెందిన వాస స్టూడియో అధినేత వాసుదేవ నాయుడు మృతి చెందారు. విషయం తెలుసుకున్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి వాసు దేవ నాయుడు స్వగ్రామం నాగయ్యగారిపల్లెకు చేరుకొని ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

విద్యార్థికి ఎమ్మెల్యే అభినందన

ప్రజాశక్తి - నాయుడుపేట: అమరావతిలో జరిగిన మాక్ అసెంబ్లీలో పాల్గొని ప్రతిభ చాటిన నాయుడుపేట జడ్పీ హై స్కూల్ విద్యార్థిని కావలి పల్లవిని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అభినందించారు. ఆదివారం నాయుడుపేట పట్టణంలోని జడ్పీ హైస్కూల్లో జరిగిన అభినందన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన 175 మంది విద్యార్థుల్లో పల్లవి ఒకరు కావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిప్యూటీ స్పీకర్‌ను కలిసిన రవి రాజు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణానికి చెందిన ఇంటర్నేషనల్ వార్క్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రవిరాజు భీమవరంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షుడు డిప్యూటీ స్పీకర్ శ్రీ రఘురామకృష్ణం రాజును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో వార్క్స్ అసోసియేషన్ కార్యక్రమాలను విస్తరించి, ప్రజల ఆరోగ్యాభివృద్ధికి సేవలు అందించేందుకు సహకరించాలని డాక్టర్ రవిరాజు కోరారు. గ్రామ స్థాయిలో వాకింగ్ క్లబ్‌ను ప్రోత్సహించడం, ఆరోగ్యంపై అవగాహన పెంచడం వంటి అంశాలపై ఇద్దరూ చర్చించారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు స్థానిక అభివృద్ధి, ప్రజా ఆరోగ్యానికి దోహదపడే కార్యక్రమాలకు తగిన ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణమరాజు, వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

నేడు ఐటీకి రానున్న మంత్రి నారాయణ

ప్రజాశక్తి -ఏర్పేడు: ఏర్పేడు సమీపంలోని ఐఐటి తిరుపతిలో 8వ ఇండియన్ లీన్ కన్స్ట్రక్షన్ కాన్ఫరెన్స్ (ఐఎల్‌సిసి–2025) నిర్వహిస్తున్నట్లు ఐఐటి డైరెక్టర్ కెఎన్ సత్యనారాయణ తెలియజేశారు. ఆదివారం వర్క్ షాప్ డే గాను, సోమవారం ఇండస్ట్రీ డే గాను, మంగళవారం అకడమిక్ కాన్ఫరెన్స్ డే గాను నిర్వహిస్తారని తెలిపారు. తను అకాడమిక్ పార్టనర్ గాను, అనుప్ మాథ్యూ ఇండస్ట్రీ పార్ట్నర్ గాను వ్యవహరించనున్నామని తెలిపారు. ఏపీ మున్సిపల్ అండ్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టర్ నారాయణ ఆదివారం జరిగే ఇండస్ట్రీ డే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేయనున్నారని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలు పాల్గొని పలు అంశాలపై ప్రజెంటేషన్ ఇవ్వడం జరుగుతుందని సత్యనారాయణ తెలియజేశారు.

ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎంపిక

ప్రజాశక్తి -కోట: మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ నెల్లూరు జిల్లా ఉద్యోగుల నూతన కార్యవర్గం 30 తేదీన నెల్లూరు వెలమ సంఘం భవనం పోలీస్ కాలనీలో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా డి.శ్రీకాంతరాజు, (ప్రెసిడెంట్, రాష్ట్ర మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి అధ్యక్షతన నిర్వహించారు. నూతన కార్యవర్గంలో జిల్లా అధ్యక్షులుగా కె.పి. క్రిష్ణయ్య, అసోసియేట్ అధ్యక్షులుగా పి.తిరుపాలేని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డి.శ్రీకాంత్ రాజు, సూపర్ వైజర్లు ఉన్న పని ఒత్తిడిని, డిపార్ట్మెంట్‌లో వివిధ ఉద్యోగుల ప్రమోషన్‌లో జాప్యం నివారించుటకు డైరెక్టర్ పరిధిలో పోరాడి సాధించుకోవాల్సిన చాలా సమస్యలు అవసరం ఉందని తెలియజేస్తూ దీనికి ప్రతిఒక్కరూ సంఘీభావం కావాలని పిలుపునిచ్చారు.

జోన్ అడ్వైజరీ సమావేశం



ప్రజాశక్తి - తిరుపతి టౌన్: తిరుపతి ఎయిర్ బైపాస్ రోడ్డు, యూత్ హాస్టల్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీనివాస ఆధ్వర్యంలో ఆదివారం జోన్ అడ్వైజరీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 50 మంది లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 317a తిరుపతి జిల్లా ప్రతినిధులు విచ్చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ మన జోన్‌లో లయన్స్ క్లబ్ కార్యక్రమాలను మరింత ముమ్మరం చేయాలని, రాబోయే రోజులలో పేదవారి ఆకలి తీర్చేందుకు లయన్స్ క్లబ్ సభ్యులందరూ సమిష్టిగా పనిచేయాలని తెలిపారు. అలాగే రక్తదానాలు, కంటి చూపు విద్యాపరమైన సహాయం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు మత్తిన భాస్కర్, ఆర్కాట్ కృష్ణప్రసాద్, చిట్టిబాబు రెడ్డి, రాజేంద్రప్రసాద్, సోమయ్య, వాసు, రాజు, శాంతి నాదర్, జగన్నాథం, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు

గూడూరును జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని షాదీ మంజిల్‌లో గూడూరును జిల్లా కేంద్రం చేయాలని లేని పక్షంలో నెల్లూరు జిల్లాలో కలపాలని పలు రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు ఉద్యోగ సంఘాలతో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ కన్వీనర్‌గా దశరథ రామిరెడ్డిని ఎన్నుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే సునీల్ కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు జోగి శివకుమార్, కె.వి.పి.ఎస్ నాయకులు ఆడపాల ప్రసాద్, ఎంబేటి చంద్రయ్య, బి.చంద్రయ్య, పలు రాజకీయ పార్టీ నాయకులు , స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ఉద్యోగ సంఘాల నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

గూడూరును తిరుపతిలో విలీనం చేసిన పాపం వైసీపీదే : ఎమ్మెల్యే పాశం

గూడూరును తిరుపతి జిల్లాలో కలిపిన పాపం వైసీపీదేనని, నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చొక్కాలు పట్టుకోవాలని మాట్లాడారని, ఆ పని అప్పుడు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గూడూరును తిరుపతి జిల్లాలో కలిపినప్పుడు ఏ ఒక్క వైసీపీ నాయకుడు కూడా ఎందుకు మాట్లాడలేదన్నారు. వైసీపీ చేసిన పనికి ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పారని తెలిపారు. ప్రజల ఆకాంక్షను అసెంబ్లీలో తెలియజేశామని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు కిరణ్ కుమార్, పులిమి శ్రీనివాసులు, రహీం, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు .

ప్రజల మనోభావాలు పరిగణలోకి తీసుకోవాలి : ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక

గూడూరులో ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గద్దల మునెయ్య మాట్లాడుతూ ప్రజల మనోభావాలను పరిగణలోకి తీసుకోకుండా గూడూరును తిరుపతి జిల్లాలోనే కలిపి ఉంచే నిర్ణయం సరికాదన్నారు. ప్రాంతాల వారిగా శాస్త్రీయమైన భౌగోళిక పరిస్థితులను అధ్యయనం చేయాలని సూచించారు.

దంపతులు సంతోషంగా ఉండేలా చూడండి : డాలర్స్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: న్యూ సమైక్య మ్యారేజ్ మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి 5 వార్షికోత్సవం ఆదివారంతిరుపతి కచ్చపి ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియేటర్స్‌ని ఉద్దేశించి మాట్లాడుతూ పెళ్లి అనేది రెండు జీవితాల కలయిక, ఇద్దరి భాగస్వాముల మధ్య సత్సంబంధాలు ఏర్పాటు చేస్తున్న మీడియేటర్స్ ఎటువంటి ఇబ్బందులు లేకుండా జీవితాంతం సుఖసంతోషాలతో మెలిగేలా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ సమన్వయకర్త సీఆర్ రాజన్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని, తెదేపా నాయకుడు సైకం జయచంద్ర రెడ్డి, మీడియేటర్స్ సంఘం నేతలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పరకామణి కేసు నిగ్గుతేల్చాల్సిందే

■ సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ నారాయణ

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: తిరుమల పరకామణి అవినీతి వ్యవహారంలో నేరం చేసిన వాళ్లు ఎవ్వరైనా కఠిన శిక్షలకు గురికావాలని సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ కె.నారాయణ స్పష్టం చేశారు. ఆదివారం తిరుపతి బైరాగిపట్టెడలోని గంధమనేని శివయ్యభవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పుణ్యక్షేత్రంలో అవినీతి ఆందోళనకరమన్నారు.సుమారు 30 సంవత్సరాలు సేవలందించిన ఉద్యోగి రవికుమార్, 14 కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడటం దారుణమన్నారు. ఆ మొత్తాన్ని తిరిగి ఇచ్చేస్తామంటే.. అది స్వామివారికి లంచం ఇచ్చినట్టే కాదా? అని ప్రశ్నించారు. కేసు నమోదు చేసిన ఇన్‌స్పెక్టర్ సతీష్ హత్యకు గురవడం అనుమానాస్పదంగా ఉందన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్ పర్యటన నేపథ్యంలో అంతర్జాతీయంగా టెన్షన్ వాతావరణం నెలకొందని అభిప్రాయపడ్డారు. ట్రంప్ 'టారిఫ్ వార్' పేరుతో అమెరికా చేసిన ఒత్తిళ్లను ఖండించారు. దేశ ఆర్థిక వ్యవస్థ ధనిక వర్గాల ఆధీనంలోకి జారిపోతోందని, మోడీ ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఆదాని–అంబానీ పావులుగా మారిందని విమర్శలు గుప్పించారు. అమరావతి భూసేకరణలో అనేక అనుమానాలు ఉన్నాయని, గ్రామాల వారీగా పట్టాలు, లబ్ధిదారుల వివరాలపై పూర్తి పారదర్శకత అవసరమని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, నదియా, ఉదయ్, నగర కార్యదర్శి విశ్వనాథ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో తాగునీటి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి - చంద్రగిరి: చంద్రగిరి మండలం, రాయలపురం పంచాయతీ హరిజనవాడలో తాగునీరు కలుషితం కావడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే పులివర్తి నానిని కోరారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అధికారులు నీటిని పరీక్షించి, ఆ నీరు తాగడానికి ఉపయోగకరంగా లేదని ధృవీకరించారు. సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే 30 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. ఈ నిధులతో, దోసిళ్ల వంక వద్ద రెండు కొత్త బోర్లు వేయడానికి పనులు మొదలయ్యాయి. ఈ బోరు నీటిని రెండు కిలోమీటర్లు పైపులైను ద్వారా గ్రామానికి తరలించి, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం కల్పించాలని సంకల్పించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

అంతర్జాతీయ పోటీల్లో వశిష్ట విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: అంతర్జాతీయ స్థాయిలో మలేషియాలో నిర్వహించిన ప్రపంచ దేశాల విద్యార్థులు పాల్గొన్న విశ్వం ఎడ్యుటెక్ ల్యాబ్ హైదరాబాద్ నిర్వహించిన, అబాకస్ వేదిక్ మ్యాథ్స్ పోటీ పరీక్షలలో వశిష్ట, చైతన్య పాఠశాలల విద్యార్థి పృథ్వి బహుమతి సాధించారు. 4వ తరగతి విద్యార్థి ఓ.పృథ్వి ఇంటర్నేషనల్ గజ్మ కంపీటీషన్ అవార్డు, థర్డ్ ప్రైజ్ సాధించినందుకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. విశ్వం ఎడుటెక్ ల్యాబ్స్ హైదరాబాద్ డైరెక్టర్ ప్రసాద్, సతీష్ బాబు చేతుల మీద సత్కరించారు.వారు మాట్లాడుతూ పృథ్వి అంతర్జాతీయ స్థాయి లో బహుమతి సాధించేందుకు సహకరించిన ఆ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ కొండూరు రెడ్డ య్య రాజును, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, అబాకస్ ఉపాధ్యాయురాలు నాగవేణి, అబాకస్ ట్రైనర్ నాగార్జునని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - వాకాడు : వాకాడు మండలం కోడెవాక గ్రామంలో ఆదివారం షిరిడి సాయి అక్షయ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం దాతల సహకారంతో పేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. విద్యానగర్ గ్రామానికి చెందిన చిల్లకూరు సాయిరెడ్డి దాతృత్వంతో దాదాపు 50 మంది పేద వృద్ధులకు దుప్పట్లను సంస్థ ప్రతినిధులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అల్లం రమణయ్య, ప్రతినిధులు పెల్లూరు కోటిరెడ్డి, వెంపులూరు బాబురావు, పెళ్లూరు బాబురెడ్డి, అల్లం శ్రీనివాసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

5న ఆకేపాటి తిరుమల మహాపాదయాత్ర

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం): అన్నమయ్య తిరుమలకు నడిచిన కాలి నడక మార్గాన్ని పునరుద్ధరించాలని గడిచిన 22 సంవత్సరాలుగా కడప మాజీ జెడ్పీ చైర్మన్, వైసిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమరనాథరెడ్డి తిరుమలకు మహా పాదయాత్రగా వెళుతున్నారని, ఈనెల 5వ తేదీన 23వ తిరుమల మహా పాదయాత్ర ఆకేపాడులోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం నుండి ప్రారంభమవుతుందని అమరనాథరెడ్డి వ్యక్తిగత కార్యదర్శి గాలితొట్టి శంకరయ్య తెలిపారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో పాదయాత్రకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ వేలాది మందితో రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమరనాథరెడ్డి ప్రతి ఏటా గోవింద నామ భజన చేసుకుంటూ తిరుమలకు వెళ్లడం జరుగుతోందన్నారు. పాదయాత్రలో గోవింద మాల ధారణతో పాల్గొని భక్తులకు అల్పాహారం, భోజనం, వైద్య సేవలు తదితరాలన్నింటిని ఆకేపాటీ అనిల్ కుమార్ రెడ్డి పర్యవేక్షిస్తారన్నారు. ఈ సమావేశంలో కల్లూరు చెంగయ్య, ప్రతాప్, కృష్ణ పాల్గొన్నారు.

ఓబిసి రిజర్వేషన్లపై చలో ఢిల్లీ కార్యక్రమం

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం): ఓబిసి రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ చేయాలని, పార్లమెంటు శీతాకాల సమావేశాలలో రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 15, 16వ తేదీల్లో చలో ఢిల్లీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు అఖిలభారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ తెలిపారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో 34 శాతం రిజర్వేషన్లను బీసీలకు అమలు చేస్తామని హామీ ఇచ్చారని, కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యమైన టిడిపి ఈ రిజర్వేషన్ల అమలు కోసం రాజ్యాంగ సవరణ బిల్లు శీతాకాల సమావేశాలలో ప్రవేశపెట్టి ఆమోదింప చేసే విధంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. అలానే రీసెర్చ్ స్కాలర్ విద్యార్థులకు ప్రతి విద్యార్థికి రూ.30వేల రూపాయల స్టైఫండ్ ఇవ్వాలని, బీసీ మహిళలకు, నిరుద్యోగులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎన్బిసిఎఫ్డిసి రుణాలు, బ్యాంకు లింకేజీ రుణాలు రూ.972 కోట్ల రూపాయలు విడుదల చేయాలని సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు, ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఉమాభాయి, రాయలసీమ అధ్యక్షులు విజయ్ ఉత్తరాది, జిల్లా అధ్యక్షులు వెంకట్ యాదవ్, సునీల్, గోవర్ధన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వం చేసిన వారిని పట్టుకోండి

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం): టీటీడీ పరకామణి డాలర్ల చోరీ కేసులో మధ్యవర్తిత్వం చేసి, స్వలాభేక్షకు పాల్పడిన వారిని పట్టుకోవాలి గాని, తనపై టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి అవాస్తవాలు ప్రచారం చేయడం సరికాదని మాజీ టీటీడీ బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను ఎస్టేట్ కమిటీలో ఒక సభ్యుడునని, ఎస్టేట్ కమిటీకి ఎటువంటి అధికారాలు ఉంటాయో కూడా అవగాహన లేని వ్యక్తి తనను అడ్డుపెట్టుకొని రవికుమార్‌కు చెందిన ఆస్తులను చక్కబెట్టుకున్నారని చెప్పడం దారుణమన్నారు. వాస్తవంగా ఎస్టేట్ కమిటీకి ఎటువంటి తీర్మానం చేసే అధికారం లేదన్నారు. ఇక టేబుల్ అజెండేగా రవికుమార్ టీటీడీకి గిఫ్ట్ డిడ్ కింద ఇచ్చే ఆస్తుల అంశం గురించి తనకు తెలియదన్నారు. సిఐడి అధికారులు నన్ను విచారణకు పిలిచారని, వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానన్నారు. సర్పంచ్, ఎంపీపీగా తరువాత టిటిడి బోర్డు సభ్యుడుగా పనిచేసిన తన వ్యక్తిగతాన్ని గురించి తిరుపతిలోని కూటమి పార్టీల నాయకులను అడిగి పట్టాభి తెలుసుకోవాలన్నారు. తిరుమల శ్రీవారి ప్రతిష్టను పెంచే విధంగా మాట్లాడాలి కానీ, సంబంధం లేని వ్యవహారాలలో తన పేరును ప్రస్తావించడం మంచి పద్ధతి కాదన్నారు. రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని, ప్రజలు కూటమి పార్టీ నాయకులపై నమ్మకం ఉంచి గెలిపిస్తే, వాటిని పక్కదారి పట్టించి వ్యక్తిగతంగా సంబంధం లేని వ్యవహారాల్లో తన పేరును ప్రస్తావించారన్నారు. రవికుమార్ గిఫ్ట్ డీడ్ ఆస్తుల విషయంలో ఎవరు మధ్యవర్తిత్వం చేశారో వారిని గుర్తించాలని హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో కల్లూరు చంగయ్య, సురేష్ కుమార్ పాల్గొన్నారు.

తిరుపతి జిల్లాలో ముసురు వర్షాలు

వెంకటగిరి మండలంలో అత్యధికంగా25.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: ద్విత్వ తుఫాన్ ప్రభావంతో తిరుపతి జిల్లాలో పలు మండల్లలో ముసురు వర్షాలు కురుస్తూ ఉండగా, కొన్ని మండలాల్లో భారీ వర్షాలు కురిసాయి. శనివారం నుంచి ముసురు వర్షాలు కురిసాయి. ఆదివారం కూడా వర్షాలు పడంతో జిల్లావ్యాప్తంగా అధికారులు అప్రమత్తమయ్యారు. ముఖ్యంగా తమిళనాడుకు ఆనుకుని ఉన్న మండలాలతో పాటు నెల్లూరు జిల్లాకు అనుకున్న మండలాల్లో భారీ వర్షాలు కురిసాయి. చెరువులు తెగిపోకుండా ఉండేందుకు రెవెన్యూ యంత్రాంగం తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలను కలెక్టర్ అప్రమత్తం చేశారు. సెలవుల్లో ఉన్న రెవెన్యూ అధికారులను సెలవులను రద్దు చేస్తూ విధుల్లో చేరాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశించారు. పలు మండలాల్లో టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేశారు. వర్షాల కారణంగా తిరుపతి నగరంలో కమిషనర్ మౌర్య యుద్ధ ప్రాతిపదిక చర్యలు చేపట్టారు. శనివారం నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా నగరంలో మురుగు కాలువలు పొంగి ప్రవహించకుండా పరిశుద్ధ కార్మికుల చేత యుద్ధ ప్రాతిపదిక పనులు చేపట్టారు. నగరంలో ముఖ్యంగా వర్షాలకు పొంగి ప్రవహించే కాలువలను గుర్తించి వాటిలో ఉండే పోటీలను తీసివేసే పనులు చేపట్టారు. పెద్దపెద్ద కాలువలు పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించే విధంగా సహాయ చర్యలు చేపట్టారు. తిరుపతి జిల్లాలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు నమోదైన వర్షపాత వివరాలు ఇలా ఉన్నాయి. వెంకటగిరి మండలంలో అత్యధికంగా 25.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. చిట్టమూరు 25.0, పెళ్లకూరు 23.6, తొట్టంబేడు 22.4, దొరవారి సత్రం 20.6, వాకాడు 20.0, నాయుడుపేట19.8, కోట18.6, గూడూరు18.4, సుళ్లూరుపేట, 17.6, బిఎన్ కండ్రిగ16.6, ఏర్పేడు16.0, డక్కలి15.8, శ్రీకాళహస్తి13.6, చిల్లకూరు13.2, ఓజిలి 12.4, బాలాయపల్లి11.2, వరదయ్యపాలెం 11.2, తిరుపతి అర్బన్ 9.8, కేవీబీ పురం 8.0, రేణిగుంట 6.0, తిరుపతి రూరల్ 4.6, వడమాలపేట4.4, తడ4.2, పిచ్చటూరు 3.6, సత్యవేడు 3.4, చంద్రగిరి 2.6, ఎర్ర వారి పాలెం2.2, చిన్న గొట్టికల్లు 2.2, నాగలాపురం1.2 పుత్తూరు 0.8, పాకాల, రామచంద్రపురం, నారాయణ వారంలో వర్షపాతం నమోదు కాలేదు. కేవలం ముసురు మాత్రమే తిరుపతి జిల్లా మొత్తం374 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.

అరణియార్ ప్రాజెక్టును సందర్శించిన జిల్లా ఎస్పీ

ప్రజాశక్తి - పిచ్చాటూరు: తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజకవర్గం, పిచ్చాటూరులోని ఆరణియార్ ప్రాజెక్టును తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, పుత్తూరు డిఎస్పి రవికుమార్ ఆదివారం సాయంత్ర సందర్శించారు. దిత్వా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ఆయన ప్రాజెక్టును సందర్శించి ప్రస్తుత పరిస్థితిని అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 29 అడుగుల నీరు ఉందని అధికారులు వెల్లడించారు. ప్రాజెక్టు ద్వారా నీరు విడుదల చేసిన సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. వాగులు వంకలు నదీ పరివాహక ప్రాంతానికి వెళ్ళవద్దని ఎస్పీ ఆదేశించారు. రెవెన్యూ పంచాయతీరాజ్ సచివాలయం విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో ఏదైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు తహశీల్దార్ కార్యాలయానికి సమాచారం అందించాలన్నారు. మండల స్థాయి అధికారులు, ఎస్ఐ వెంకటేశ్వర్లు ఇరిగేషన్ అధికారులు ఎస్పీ వెంట పాల్గొన్నారు.

క్రైం న్యూస్

మహిళ అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: సూళ్లూరుపేట పట్టణంలోని రైల్వే గేట్ సమీపంలో ఉన్న కృష్ణా లాడ్జిలో ఆదివారం గుర్తుతెలియని (40–45 సంవత్సరాల) మహిళ అనుమానాస్పద స్థితిలో లాడ్జిలో మృతి చెంది ఉంది. లాడ్జిలోని రూమ్ నెంబర్ 101 లో ఆమె మృతదేహం కనిపించడంతో సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే సిఐ మురళీకృష్ణ, ఎస్సై బ్రహ్మనాయుడు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈవిడ పొన్నేరి ప్రాంతానికి చెందిన మహిళగా అయిఉండవచ్చని తెలిపారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

పిచ్చి కుక్క స్వైర విహారం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు, జెండామాను వీధిలో ఆదివారం ఒక పిచ్చికుక్క స్థానికులపై దాడి చేసింది. ఈ ఘటనలో గట్టు మునుస్వామి, కొరియర్ బాయ్ ఆకాష్, మరో వ్యక్తి గాయపడ్డారు. వారు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పట్టణంలో కుక్కల బెడద ఎక్కువైందని, అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరారు.

పిడుగుపాటుకు గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి రూరల్(తొట్టంబేడు): మండలంలోని చిట్టత్తూరు గ్రామానికి చెందిన నరసింహారెడ్డి 21వ తేదీన పిడుగుపాటుకు గురైన విషయం విదితమే. మొదటగా శ్రీకాళహస్తిలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం తిరుపతిలోని సిమ్స్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం రాత్రి సుమారు ఒంటిగంట సమయంలో ఆయన మృతి చెందారు.

జిహెచ్ఎఫ్ సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : నిరాదరణకు గురైన వృద్ధులకు ఆదరువుగా నిలుస్తున్న గివింగ్ హాండ్స్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయమని పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ హెచ్ఓడి ప్రొఫెసర్ అమృతవల్లి పేర్కొన్నారు. పట్టణంలోని బంగారమ్మ కాలనీ వద్ద గివింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న వృద్ధాశ్రమ వృద్ధులకు ఆదివారం ఆమె, తన కుమారుడు విగ్నేష్ పీహెచ్డీలో మొదటి ఫెలోషిప్ అందుకున్న సందర్భంగా అన్నదానం చేశారు. అనంతరం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గివింగ్ హాండ్స్ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : చెన్నూరులో అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందిన పార్టీ కార్యకర్త గంటా వీరయ్య కుటుంబానికి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ పంపిన ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని, బూత్ కన్వీనర్ కోలా అశోక్, నియోజకవర్గ యువత కార్యదర్శి చెన్నూరు కృష్ణమూర్తి, గంటా వెంకటేశ్వర్లు తదితరులు అందించారు.

సివిల్ రైట్స్ డే

ప్రజాశక్తి-ఏర్పేడు: ఏర్పేడు మండలం లోని రాజుల పాలెం ఎస్టీ కాలనీలో తాసిల్దార్ ఎం.భార్గవి, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి నేతృత్వంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని రెవెన్యూ ఇన్స్పెక్టర్ కూనాటి సుబ్రహ్మణ్యం, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ పౌరులకు వారి హక్కులు, అత్యాచార నిరోధక చట్టాలపై, ప్రభుత్వ పథకాల అమలు తీరుపై తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

సంతోష్ మృతికి ఎమ్మెల్యే నివాళి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : స్థానిక గేటు పుత్తూరు గాంధీ నగర్‌కు చెందిన విశ్రాంత ఏఎస్ఐ మోహన్ మనవడు సంతోష్ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గాలి బాను ప్రకాష్ వారి గృహము వద్దనివాళులు అర్పించారు.

శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
Cr.I.P. NO. 23/2024
పి. జయనాయుడు ...పిటిషనర్
వర్సెస్
వి.రఘురామ్ మరియు ఒకరు ...రెస్పాండెంట్స్
To
R1: వద్ది రఘురామ్ తండ్రి చలపతి నాయుడు, డోర్ నెం. 15-33-1, బి.పి. అగ్రహారం శ్రీకాళహస్తి టౌన్, తిరుపతి జిల్లా.
మొదటి రెస్పాండెంట్‌కి నోటీసు
పై కనిన ఐ.పి.లోని పిటిషనర్ పి.జయ నాయుడు రెస్పాండెంట్స్ అయిన వద్ది రఘురామ్ మరియు జంగం హరితల మీద పై కోర్టు Cr.I.P. ని దాఖలు చేసియున్నారు. సదరు కోర్టులో మొదటి రెస్పాండెంట్ అయిన వద్ది రఘురామ్‌కు నోటీసులు కోర్టు ద్వారా మరియు పోస్ట్ ద్వారా జారీ కానందున ప్రత్యామ్నాయ సర్వీసు నిమిత్తం 17.12.2025 తేదీన ఉదయం 10:30 ని॥లకు సదరు రెస్పాండెంట్ పై కోర్టులో హాజరై తమ యొక్క అభ్యర్థనలను నేరుగాగానీ, అడ్వకేట్ ద్వారా గానీ తెలుపుకొనవలెయును. అట్టు లేని యెడల సదరు దావాను సదరు రెస్పాండెంట్ పరోక్షములో తీర్మానించబడును.
ఇట్లు
కాయం సుధాకర్ రెడ్డి, బి.కాం, ఎం.ఎల్
అడ్వకేట్, శ్రీకాళహస్తి,
9247318637

శ్రీకాళహస్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 109/2024
కెనరాబ్యాంక్, శ్రీకాళహస్తి ...వాది
వర్సెస్
జి.శ్రీధర్ మరియు మరొకరు ...ప్రతివాదులు
To
D-2 గుత్త నరేంద్ర తండ్రి రామక్రిష్ణమ నాయుడు, వూడి గ్రామం, తొట్టంబేడు మండలం, తిరుపతి జిల్లా.
రెండవ ప్రతివాదికి సమన్లు
వాది కెనరా బ్యాంక్ శ్రీకాళహస్తి ప్రతివాదులు గుత్త శ్రీధర్ మరియు గుత్త నరేంద్ర మీద రూ॥ 2,20,788/- లకు బాకీ నిమిత్తము దావా దాఖలు చేసియున్నారు. అందుకు రెండవ ప్రతివాదికి కోర్టు సమన్లు కోర్టు ద్వారా కానీ పోస్టు ద్వారా జారికానందున ప్రత్యామ్నాయ సర్వీసు నిమిత్తం 15.12.2025 తేదీన ఉదయం 10:30 ని॥లకు సదరు ప్రతివాది పై కోర్టులో హాజరు తమ యొక్క అభ్యర్థనలను నేరుగానీ లేక అడ్వకేట్ ద్వారా గానీ తెలుపుకొనవలెను. అట్లు లేని యెడల సదరు ప్రతివాది పరోక్షములో తీర్మానించబడును.
ఇట్లు
కాయం సుధాకర్ రెడ్డి, బి.కాం, ఎం.ఎల్
అడ్వకేట్, శ్రీకాళహస్తి,
9247318637

శ్రీకాళహస్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 374/2022
కెనరాబ్యాంక్, శ్రీకాళహస్తి ...వాది
వర్సెస్
హనుమసాయి సూపర్ మార్కెట్ Rep.by its Prop. ఆర్. రేవతి మరియు మరొకరు ...ప్రతివాదులు
To
D-1 హనుమసాయి సూపర్ మార్కెట్ Rep.by its Prop. ఆర్. రేవతి, హెచ్.పి.గ్యాస్ ఏజెన్సీ ఎదురుగా, పానగల్, శ్రీకాళహస్తి.
D-2 కె. ఉష, భర్త మునిబాబు, Near అమర జ్యోతి అపార్ట్‌మెంట్, బాలాజీ నగర్, పానగల్ శ్రీకాళహస్తి, తిరుపతి జిల్లా.
ప్రతివాదులకు సమన్లు
వాది కెనరా బ్యాంక్ శ్రీకాళహస్తి ప్రతివాదులు హనుమసాయి సూపర్ మార్కెట్ Rep.by its Prop. ఆర్.రేవతి మరియు కె.ఉష మీద రూ॥ 10,34,568/- లకు బాకీ నిమిత్తం దావా దాఖలు చేసియున్నారు. అందుకు ఒకటి మరియు రెండు ప్రతివాదులకు కోర్టు సమన్లు కోర్టు ద్వారా కానీ పోస్టు ద్వారా కానీ జారికానందున ప్రత్యామ్నాయ సర్వీసు నిమిత్తం 04.12.2025 తేదీన ఉదయం 10:30 ని॥లకు సదరు ప్రతివాదులను పై కోర్టులో హాజరై తమ యొక్క అభ్యర్థనలను నేరుగానీ లేక అడ్వకేట్ ద్వారా గానీ తెలుపుకొనవలెను. అట్టు లేని యెడల సదరు ప్రతివాదల పరోక్షములో తీర్మానించబడును.
ఇట్లు
కాయం సుధాకర్ రెడ్డి, బి.కాం, ఎం.ఎల్
అడ్వకేట్, శ్రీకాళహస్తి,
9247318637

వాటర్ ప్లాంట్ పై పర్యవేక్షణ కరువు

వాటర్ ప్లాంట్ యజమానుల దాహానికి బలవుతున్న ప్రజలు

నీళ్ల కంపెనీలకు పెట్టుబడిగా మారుతున్న అధికారుల నిర్లక్ష్యం

ప్రజాశక్తి - నాయుడుపేట: అధికారుల నిర్లక్ష్యాన్ని పెట్టుబడిగా మార్చుకుని ధనార్జనే ప్రధమంగా అమాయక ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్న నీళ్ళ కంపెనీల యాజమాన్యం. మనిషి ఎంత ఆకలి వేస్తున్న ఆహారాన్ని అయినా వాయిదా వేయగలడు గాని దాహాన్ని మాత్రం వాయిదా వేయలేడు.పల్లెలలో అయితే దాహాన్ని తీర్చుకునేందుకు పొలాల వద్ద మోటార్లు చెరువులు బావులు పంచాయతీ కొళాయిలు ఇలా ఏదో ఒక మార్గంలో అనేక సదుపాయాలు పల్లె ప్రజలకు అందుబాటులో ఉంటాయి. పట్టణంలో కూడా గతంలో పల్లెల స్థాయిలో కాకపోయినా ఎంతోకొంత ఉచిత నీటి సదుపాయాలు అక్కడక్కడ కనిపించేవి ఈ మధ్యకాలంలో పట్టణాల్లో ఉచిత నీటి సదుపాయాలు పూర్తిగా కనుమరుగైపోయాయని కచ్చితంగా చెప్పవచ్చు. ఒకవేళ పట్టణాల్లో ఉచిత నీటి సదుపాయాలు ఎక్కడైనా ఉన్నప్పటికీ పట్టణ ప్రజలు,పనుల నిమిత్తం పల్లెల నుంచి పట్టణాలకు వచ్చేవాళ్లు వాటిని వినియోగించుకోకపోవడంతో అవి కూడా కనిపించకుండా పోయాయి. ఇక పట్టణాలలో బయట తిరిగే వారు దాహార్తిని తీర్చుకోవాలంటే కూల్ డ్రింక్ షాప్ లే గతి.ఇది పసిగట్టిన వాటర్ ప్లాంట్ యాజమాన్యం ధనార్జనే ధ్యేయంగా నిబంధనలకు నీళ్లు వదిలేసి నీటిని వ్యాపార వస్తువుగా మలుచుకుని ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుకోవడం పరిపాటిగా మారిపోయింది. ఉన్న వారు దాహాన్ని తీర్చుకోవాలంటే పేరు మోసిన పెద్దపెద్ద బ్రాండెడ్ వాటర్ బాటిల్ కొనుక్కుని తాగుతుంటారు. కానీ పల్లెల నుంచి పట్టణాలకు వచ్చే వారు,



పనుల నిమిత్తం బయట తిరిగే పట్టణ ప్రజలు వీళ్ళందరూ తక్కువ ధరకు వస్తాయని వాటర్ ప్యాకెట్లు,క్యాన్లలో విడిగా అమ్మే వాటర్ పైనే ఆధారపడుతుంటారు. నాయుడుపేట పట్టణంలో వాటర్ ప్లాంట్ పై నీటి విక్రాలపై అధికారుల పర్యవేక్షణ ఏమాత్రం కనిపించకపోవడంతో ఇదే అదునుగా తీసుకుని కూల్ డ్రింక్ షాపులు వాళ్ళు,లోకల్ వాటర్ ప్లాంట్ యజమానులు ఏమాత్రం నాణ్యత ప్రమాణాలను పాటించకుండా ఆరోగ్యానికి హానికరమైన నీటిని విక్రయిస్తున్నా రన్న వాదన లు అధికమవుతున్నాయి. నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో చిన్నవి పెద్దవి కలుపుకొని దాదాపుగా పది నుంచి పదిహేను వాటర్ ప్లాంట్ లు కలవు.వీటిలో 5 పెద్ద వాటర్ ప్లాంట్ లు ఉన్నాయి ఇక్కడ వాటర్ బాటిల్లు,వాటర్ ప్యాకెట్లు,వాటర్ క్యాన్లు తయారవుతాయి.వాటర్ ప్యాకెట్ల పై నిషేధం ఉన్నప్పటికీ వాటిని ఏ ఒక్క యజమాని లెక్క పెట్టారు అధికారులు సైతం వాటర్ ప్యాకెట్ల నియంత్రణపై చర్యలు చేపట్టిన దాఖలాలు ఎక్కడా కనిపించవు. ఇదే అదునుగా వాటర్ ప్లాంట్ల యజమానులు వినియోగానికి పనికిరాని వాటర్ ప్యాకెట్లను ఒక్క నాయుడుపేట లోనే కాదు నాయుడుపేట చుట్టుపక్కల పల్లెలలో సైతం షాపుల ద్వారా విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యంతో వ్యాపారం చేస్తున్నారు. ఇక్కడ చెప్పుకోవాల్సిన మరో గొప్ప విషయం ఏమిటంటే వీటిపై ఎక్కడ కూడా ఎక్స్పైరీ డేట్ అనేది కనిపించదు.ఇళ్లకు సరఫరా చేసే వాటర్ క్యాన్లు పగిలిపోయి పాడైపోయి ఉన్నా కూడా ఏళ్ల తరబడి వాటినే వాడతూ ప్రజలకు పరోక్షంగా విషాన్ని సరఫరా చేస్తున్నా రన్నది కనిపిస్తున్న వాస్తవం. ఓ పక్క అధికారుల పర్యవేక్షణ లేకపోవడం,మరోపక్క ఎక్స్పైరీ డేట్ అనేటివి ముద్రించకపో వడంతో ఎప్పటినుంచో నిల్వ ఉంచిన నీటిని ప్రజల చేత తాగిపి స్తూ వాళ్లని హాస్పిటల్ పాలు చేయడమే కాకుండా, ఎక్కడబడితే అక్కడ వాటర్ ప్యాకెట్ల కవర్ల తో పేరుకుపోయి పర్యావరణాన్ని సైతం నాశనం చేస్తున్నారు.ఇంత నష్టం జరుగుతు న్నప్పటికీ అధికారులు నిశ్శబ్దం వహించడంలో ఆంతర్యమేమిటో వాటర్ ప్లాంట్ యాజమాన్యులకు ప్రజారోగ్యాన్ని, పర్యావరణాన్ని ఇంతలా నాశనం చేస్తున్న అధికారులు నాయకులు వారిపై చర్యలు ఎందుకు చేపట్టడం లేదు అన్న వాటిపై సమాధానం లేదు. ఇప్పటికైనా అధి కారులు బాధ్యతాయుతంగా ఆలోచించి ప్రజా ఆరోగ్యానికి హాని కలిగించే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.